నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం డిసెంబర్ 08, 2024 www.navatelangana.com





రోడ్డుపై గుంతలు పూడ్చివేత

- సీనియర్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో శ్రమదానం



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని 43, 28 వార్డు సరి హద్దులో ఉన్న ఉస్మానియా మజీద్ రోడ్డులో అనేక గుంతలు ఉండటం తో సీనియర్ జర్నలిస్టు ఎండి.ఆయూబ్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో శనివారం గుంతలను పూడ్చారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పై అనేక సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా స్పందించక పోవడంతో సీనియర్ జర్నలిస్ట్ తన సొంత ఖర్చులతో తానే స్వతహాగా గుంతలను పూడ్చారు. సామాజిక దృక్పథంతో శ్రమదానం చేసి గుంతలను పూడ్చడం వల్ల స్థానిక కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



యూనిట్2ను ప్రారంభించిన సీఎం

- యాదాద్రిథర్మల్ పవర్ ప్లాంట్‌లో 40 నిమిషాలు గడిపిన సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో యూనిట్ 2 ప్లాంట్ ను శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ విద్యుత్ ప్లాంటును జాతికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. కాగా యూనిట్ ప్రారంభించేందుకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భారీ బందోబస్తు నిర్వహించారు. 3.15 గంటలకు రావలసిన ముఖ్యమంత్రి 4.07 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా యాదాద్రి పవర్ ప్లాంట్ కు చేరుకున్నారు.4.20 గంటలకు ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పైలాన్ కు చేరుకొని ఆవిష్కరించి యూనిట్ 2 ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి 800 మెగా వాట్ల విద్యుత్ ను గ్రేడ్ కు అనుసంధానం చేశారు. తిరిగి కాన్వాయ్ ద్వారా హెలిప్యాడ్ కు చేరుకొని 5 గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి నల్గొండకు వెళ్లిపోయారు మొత్తం మీద 53 నిమిషాలు యాదాద్రి పవర్ ప్లాంట్ లో ముఖ్యమంత్రి గడిపారు అందులో 40 నిమిషాలు ప్లాంట్ లోనే ఉండి అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డి, టీఎస్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, సీఈ సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు ఉన్నారు

సీఎంకు స్వాగతం

దామరచర్ల :యాదాద్రి థర్మల్‌ప్లాంట్‌లోని యూనిట్ 2 ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తోపాటు పలువురు మంత్రులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు.

మూసీనది పునర్జీవ ప్రాజెక్టు నిర్మించి ...

కాలుష్యం నుంచి విముక్తిని కలిగిస్తాం

- యుద్ధప్రాతిపదికన ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి సరఫరా పనులు
- సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మూసీ నది పునర్జీవ ప్రాజెక్టును నిర్మించి నల్గొండ జిల్లా వాసులకు పారిశ్రామిక వ్యర్థాలు, కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌బీసీ వద్ద రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభస్థలికి చేరుకున్న ముఖ్యమంత్రి బ్యాంకు లింకేజ్ ద్వారా 815 కోట్ల 73 లక్షల రూపాయల చెక్కును స్వశక్తి మహిళా సంఘాలకు అందజేశారు. నల్గొండ పట్టణంలో సెట్విస్ ద్వారా రెండు కోట్ల రూపాయలతో మహిళల కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రారంభోత్సవం, 15 కోట్ల రూపాయలతో నిర్మించే హరిత హెూటల్, నల్గొండ పట్టణంలో 109 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులు, 10 కోట్లతో నిర్మించే నూతన గ్రంథాలయ భవనం, కనగల్, తిప్పర్తి మండలాలలో నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా పూర్తి చేశారు.అనంతరం ప్రజలనుద్దేశించి సీఎం మాట్లాడుతూ సంవత్సరం క్రితం డిసెంబర్ 7, 2023న హైదరాబాద్ లోను ఎల్బి స్టేడియంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిందని, చరిత్రలో 2 జూన్,2014 కు ఎంత ప్రాధాన్యత ఉందో డిసెంబర్ 7,2023కు, డిసెంబర్ 7, 2024 కు అంతే ప్రాధాన్యత ఉందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించడంలో నల్గొండ జిల్లా ముందు వరుసలో ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవి త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ భువనగిరి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారని, మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి త్యాగం చేసింది కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అని సీఎం గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన అమర వీరుడు శ్రీకాంత్ చారి ది నల్గొండ జిల్లా అని, నిజాం లను తరిమి కొట్టిన సాయుధ రైతాంగ పోరాటానికి నల్గొండ జిల్లా నాయకత్వం వహించిందని, సాయుధ పోరాటం నుంచి ఎర్ర జెండాల పోరాటం వరకు నల్గొండ ముందు ఉందని తెలిపారు.సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయని, నల్గొండ ప్రజల కష్టాల చూసి మూసి నది ప్రక్షాళన చేపట్టామని, మూసి ప్రాజెక్టు కట్టి నల్గొండ జిల్లాకు పరిశ్రమల వ్యర్థాల, కాలుష్యం నుంచి విముక్తి



కల్పిస్తామన్నారు.

10 ఏండ్ల కేసీఆర్ పాలనలో నల్గొండ ప్రాజెక్టులను నిర్లక్ష్యం
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో నల్గొండ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని, ప్రజా ప్రభుత్వంలో యుద్ధ ప్రాతిపదికన నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ అవసరమైన పర్యావరణ అనుమతులను ప్రజా ప్రభుత్వం సాధించిందని, ప్రతి నెలా రివ్యూ చేస్తూ యాదాద్రి పవర్ ప్లాంట్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశామని అన్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు దగ్గర మోటార్ లను ప్రారంభించి రిజర్వాయర్ లోకి నీటి విడుదల చేశామని ఒక వైపు కరెంట్, మరో వైపు నీళ్ళు ఇంకోవైపు ప్రజా వైద్యశాలను నల్గొండ జిల్లాలో ఒకే రోజు ప్రారంభించామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం గతంలో 70 కోట్ల ఖర్చు చేస్తే నేడు 5 వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించి ఖర్చు చేస్తున్నామని అన్నారు.

3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 9.5 కిమీ పనులు మిగిలాయని, ప్రపంచంలో ఆధునిక సాంకేతిక తీసుకొని వచ్చి 3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని, ఉదయ సముద్రం క్రింద 6 నెలలో 50 వేల ఎకరాల, సంవత్సర కాలంలో లక్ష ఎకరాల్లో నీరు అందిస్తామని అన్నారు.మూసి నది క్రింద 3 కాలువలు మంజూరు చేసి రైతులకు పుష్కలంగా సాగు నీరు విడుదల చేస్తామని, సాంకేతిక కారణాల వల్ల 1.2 టిఎంసి లతో గండమల రిజర్వాయర్ నిర్మాణం చేస్తామని, నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై ఉన్న లిఫ్ట్ మరమ్మత్తులు 100 శాతం పూర్తి చేస్తామని అన్నారు. నక్కల గండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నెల్లికల్లు లిఫ్ట్ 2 దశలో, డిండి ప్రాజెక్టు ప్రత్యేక శ్రద్ధ తో పూర్తి చేస్తామని అన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు దివంగత నేత వైయస్సార్ హయాంలో కొట్లాడి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు 65 శాతం, బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ను 75 శాతం పూర్తి చేసుకున్నా మన్నారు. నల్గొండ కు ఒక డెంటల్ కళాశాల ను నల్గోండ కు మంజూరు చేయాలని, శివన్న గూడెం, బస్వాపూర్, గండమల రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని,40 లక్షల జీవితాలకు ఆశ కల్పించే విధంగా మూసీ నది పునర్జీవన పథకం చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కప్ పై రూపొందించిన పాటలసిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల అయిలయ్య ,బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, కంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, జైవీర్ రేడ్డి , ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్లంల చుట్టూ సీఎం అరగంట...



- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభం.
- తెల్లకార్లకు అనుమతి లేదు... ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని ఆపేసిన పోలీసులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పాలన సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా 1000 కోట్లతో నిర్మాణం జరుగుతున్న బ్రాహ్మణ వెల్లంల ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల లో పైలాన్ ఆవిష్కరించి ఎడమ కాలువకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు రిజర్వాయర్ వద్ద కొబ్బరికాయ కొట్టి, పసుపు, కుంకుమ, పండ్లు, కృష్ణమ్మకు చీర, పూలు నీటిలో వదిలి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ డ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , నీటిపారుదల, శాఖ మంత్రి నల్ల మాధ ఉత్తంకుమార్ రెడ్డి, ,బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి మూడు గంటల 14 నిమిషాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , నీటిపారుదల, శాఖ మంత్రి నల్ల మాధ ఉత్తంకుమార్ రెడ్డి.,తో కలిసి ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకున్నారు. అక్కడ నుంచి మొదట పైలాన్ ఆవిష్కరణ, ఎడమ కాలువ కు శంకుస్థాపన, ప్రాజెక్టు రిజర్వాయర్ వద్ద పూజలు చేశారు. తిరిగి 3. 45 నిమిషాలకు హెలికాప్టర్లో దామచర్లకు తిరిగి వెళ్లారు.నల్గొండ ,భువనగిరి ఎం పి లు కుందూర్ జయవీర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎం ఎల్ ఎ లు వేముల వీరేశం, రాజగోపాల్ రెడ్డి,బాలు నాయక్,బీర్ల ఐలయ్య,మందుల శామ్యూల్,నేతి విధ్యా సాగర్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్,జిల్లా ప్రాజక్టుల ఈ ఎన్ సి అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



తెల్లకార్లకు అనుమతి లేదు... ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని ఆపేసిన పోలీసులు

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పై తెల్లకార్లకు అనుమతి లేదని ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి కారణం పోలీసులు నిలిపివేశారు. దీంతో కార్ పక్కకు పెట్టేసి నడుచుకుంటూ వెళ్లారు.

ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించిన సీఎం
విద్యార్థులకు అప్రాన్ పంపిణీ చేసిన ముఖ్యమంత్రి, మంత్రులు

క్లాక్‌టవర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా కేంద్రంలో సుమారు 275 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు శనివారం రిమోట్ ద్వారా ప్రారంభించారు. అనంతరం లెక్చర్ హాలులో వైద్య విద్యార్థులకు వైట్‌కోట్స్ పంపిణీ చేశారు. నూతన వైద్య కళాశాలలో విద్యార్థులతో కలిసి బెంచీలపై కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన విద్యార్థిని చందు, ముఖ్యమంత్రితో ముఖాముఖి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను నిర్మిస్తూ అందిస్తున్న వసతులు, సేవలపై ఆనందంగా ఉందని వివరించింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ (ఐ అండ్ పీఆర్) శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- ముఖ్యమంత్రికి జూలకంటి వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు శనివారం దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సుందరకాండ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు పట్టణంలోని మధ్యలో ఉన్న రాంనగర్ లో వేల టన్నుల చెత్త పెద్ద పదార్థాలు అక్కడ వేయడం తోపాటు చెత్తను కాల్చడం వల్ల కాలుష్యం విషవాయువు ప్రజలు అనారోగ్యాల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానికంగా కాలనీ ప్రజలు ఉండలేక దూరప్రాంతాలకు వలచేలుతున్నారని ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు వివరించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు ఎన్నికల ముందు సాగర్ ఎడమకాల్వ వర్ద లెఫ్ట్ ఇరిగేషన్లు ప్రాజెక్టులు అంతర్భాగంగా ప్రభుత్వమే నడుపుతుందని హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలో ఉండడం వల్ల లిఫ్టులను మరమ్మతులు చేసి ప్రభుత్వం నిర్వహణ చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. దామచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలన్నారు సి ఎస్ ఎస్ ఆర్ కింద వైటిపిఎస్ ను అనుకొని ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు . ఆయన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్ వినోద్ నాయక్ నాయకులు ఎర్ర , పాపా నాయక్, బైరం దయానంద్ పాల్గొన్నారు.

ఏనుగు లక్ష్మమ్మకు నివాళులు



నవతెలంగాణ- చిట్యాల

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మెన్ ప్రైవేటు సెక్రెటరీ ఏనుగు నర్సింహా రెడ్డి తల్లి లక్ష్మమ్మ (90) అనారోగ్యం మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహా రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పేద కుటుంబంలో జన్మించిన లక్ష్మమ్మ భర్త మధ్యలో చనిపోయినా అధైర్య పడకుండా కుమార్తె తో పాటు,కొడుకు నర్సింహా రెడ్డి ని, కష్టపడి చదివించి, మంచి ఆఫీసర్ గా పనిచేస్తూ ఉంటే సంతోష పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు చొప్పరి మల్లేశం, ఏళ్ల మారయ్య, కల్లూరి నారాయణ రెడ్డి,పాలమాకుల అర్జున్, బెల్లి మల్లేశం,బూరుగు గోపి తదితరులు పాల్గొన్నారు.

శీల రాజయ్య ను పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

మండలంలోని సీనియర్ నాయకులు శీలా రాజయ్య శస్త్ర చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నందున ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు నంద్యాల నర్సింహా రెడ్డి,ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి లు శనివారం నాడు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఆడపిల్లల రక్షణ మనందరి బాధ్యత

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో హింస ఆడపిల్లల భద్రత పైన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు యువతీ, యువకులు సరియైన అవగాహన లేక,సమాజంలో వస్తున్నా పరిస్థితులు అర్థం చేసుకోలేక పక్కదారిపడుతూ తమ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్, డ్రగ్స్, మద్యం వల్ల తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హింస అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ టీచర్స్ .ఉమాదేవి, కవిత, నిర్మల, ప్రిన్సిపాల్, చంద్రశేఖర్, యూటీఎఫ్, సైదులు, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : రోజురోజుకు ఆడపిల్లలపై పెరుగుతున్న లైంగికదాడులు, మహిళల హత్యలను అరికట్టాల్సిన బాధ్యత, నేటి పాలకులపై ఉన్నదని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఆడపిల్లల భద్రత మనందరి బాధ్యత అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. భావి భారత పౌరులు, రేపటి భవిష్యత్తు తరాల ఆడపిల్లలని చదివించి, వారికి రక్షణగా నిలవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన యువత ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించాల్సింది పోయి, డ్రగ్స్, మద్యం ,గంజాయి వంటి వాటి మోజులో పడి ,చెడు దారిలో ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పద్మజ, మంజుల, సైదా నాయక్, శ్రీనివాస్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వామ్మో..కరెంట్ షాక్..

- భయాందోళనలో జంకుతండా ప్రజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మండలంలోని జంకు తండాలో ఇంట్లో వస్తువులు ముట్టుకుంటే షాక్ వస్తుంది. దీంతో తండా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విషయం విద్యుత్ అధికారులకు తెలియ జేసినా పట్టించుకోక పోవడంతో శనివారం తండా ప్రజలు కరెంట్ ఎర్త్ ప్రదేశంలో నీళ్లు పోసి షాక్ రాకుండా నివారించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొద్ది రోజులుగా కరెంట్ వచ్చి పోతుండడం అదే సమయంలో కరెంట్ వచ్చిన సందర్భంగా ఇంట్లో వస్తువులు ముట్టుకుంటే షాక్ కు గురి కావల్సి వస్తుంది. అందుకు కారణాలు తెలియకపోగా సమాచారం ఇచ్చిన విద్యుత్ అధికారులు పట్టించుకోకవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల శనివారం ఆర్‌బీఎస్‌కే రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం డాక్టర్ రాంబాబు విద్యార్థులకు ఆరోగ్యా పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యాకరమైన జీవితం కోసం తీసుకోవలసిన ముఖ్యమైన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్, సిబ్బంది రజిత, సునీత ఆయుష్, ఉపాధ్యాయులు రామమూర్తి, గులాం అంజాద్, అంజూమ్ అరా పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- హెచ్‌ఆర్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి



నవతెలంగాణ -నకిరేకల్

ఈ నెల 14, 15 తేదీలలో అనంతపురంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక పదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వేదిక జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి కోరారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో స్థానిక ప్రజాసంఘాల నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ ఇజ్రాయిల్ గాజా యుద్ధం , భారత దేశంలో ఈశాన్య రాష్ట్రాల్లో జరుగుతున్న మానవ హక్కుల హననం , బస్తర్ లో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న ఆదివాసి అమాయక ప్రజల ఊచకోతల నిరసిస్తూ మానవ హక్కుల వేదిక ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ కాశీరాం, హెచ్‌ఆర్‌ఎఫ్ సహాయ కార్యదర్శి, బొమ్మకంటి కొమరయ్య, రైతుకూలి సంఘం రాష్ట్ర గౌరవధ్యక్షులు, బొల్లికొండ లింగయ్య బీసీపీ జిల్లా నాయకులు సిహెచ్ వేంకటాద్రి, వంటేపాక సుందర్, మండల కృష్ణ, బొజ్జ ఆరోగ్యం, తిరుగుడు రవి, వెంకటరమణ, పుట్ట సత్తయ్య ఫయాజ్, కారింగుల యాదగిరి, గుత్త వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | డిసెంబర్ 08, 2024 | www.navatelangana.com

గొర్రెల మేకల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-మోతే

గొర్రెల మేకలకు ప్రభలే వ్యాధుల పట్ల కాపరులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అధికారి పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు సూచనలు ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలో చీడపారుడు కార్యక్రమంలో పాల్గొని ఆకస్మిక తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాపరులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఇప్పటి వరకు మండలంలో 663 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం నవంబర్ 25 నుండి ఈనెల 15 నాడు ముగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది రామకృష్ణారెడ్డి, మల్లయ్య అమల, గొర్రెల మేకల కాపరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-కోదాడరూరల్

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డు బైపాస్ పక్కన గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో టి సీతారామరాజు మంజుల దంపతులు అన్నదాతలుగా ఏర్పాటు చేసన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది పైగా స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, అడ్వకేట్లు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో దామన్న ప్యానెల్ ఘన విజయం

- పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ ఎన్నికలలో మాజీమంత్రి దామోదర్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించిందని పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌లు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దామన్న ప్యానెల్‌లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కరీమ్ బేగ్, పట్టణ అధ్యక్షులుగా బొడ్డు సాయి కృష్ణ విజయం సాధించడం హర్షణీయమని పేర్కొన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆగస్టు, సెప్టెంబరు నెలలో ఆన్ లైన్‌లో నిర్వహించగా, దామన్న ప్యానల్‌కు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారని వారు తెలిపారు. 11,700కు పైగా ఓట్లు వేయగా 6440 ఓట్ల ఆధిక్యతతో ప్యానెల్ విజయం సాధించిందన్నారు.



యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా పోటీ చేసి విజయం సాధించడానికి సహకరించిన రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, తాజా మాజీ అధ్యక్షుడు,మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్ లకు ధన్యవాదములు తెలిపారు.యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లెడ మాధవ రెడ్డి, మండల అధ్యక్షులుగా దంతాల నరేష్, చివ్వెంల మండల అధ్యక్షుడు గా సమీర్, పెన్ పహాడ్ నుండి భూక్యా శివనాయక్, ఆత్మకూరు నుండి మల్లె పాక అనిల్, జిల్లా కార్యదర్శులుగా చెరకు మణికంఠ,కోడి కుమార స్వామి,బాణాల పవన్, ఉపాధ్యక్షులు గా నారాయణ శ్రావ్య రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు గా మీసాల దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎండి అక్రంలు విజయం సాధించారని ఆయన వివరించారు.తమ ప్యానెల్ విజయానికి సహకరించిన పట్టణ, మండల, గ్రామ శాఖల అధ్యక్షులకు, మున్సిపల్ కౌన్సిలర్లలకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నాగుల వాసు, సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్ గండూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తిప్పి కొట్టాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ఈశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కార్మికులంతా ఐక్యంగా తిప్పి కొట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ఈశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు అధ్యక్షతన జరిగిన ఆ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రిటిష్ కాలంలో యావత్తు దేశంలోని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికులను తిరిగి బానిసత్వం లోకి నెట్టేసి పని బీజేపీ చేస్తుందని ఆయన విమర్శించారు. లేబర్ కోడుల వల్ల 8 గంటల పని పోయి 12 గంటల పని దినం వస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత బీఆర్ఎస్ పాలన విధానాలనే కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలలో కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 15,16 తేదీల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టనున్నామని తెలిపారు.



డిసెంబర్ 13న గ్రామ పంచాయితీ కార్మికులు చలో హైదరాబాద్ ప్రోగ్రాం నిర్వహించి పెండింగ్ వేతనాలు సాధించుకోవాలన్నారు. జిల్లాలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటాలకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు యాకలక్ష్మీ కె వెంకటనారాయణ, యాల్క సోమన్నగౌడ్, ఎం శేఖర్, వజ్జె సైధయ్య, ముత్యాలు, యాకుబ్, వట్టేపు సైదులు, రాణపంగి కృష్ణ,దనియాకుల శ్రీను, బి స్వరాజ్యం,వజ్జె సైదయ్య, సరస్వతి, నాగమణి, సైదులు, పద్మ, బాలాజీ, బొజ్జ శ్రీను, దోసపాటి శ్రీను, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సంబురాలు



నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక కళా మండలి కళాకారులు ఆటపాటల రూపంలో ప్రజలకు వివరించారు. శనివారం మండల పరిధిలోని అన్నారం, కరివిరాల, కొత్తగూడెం గ్రామాలలో ప్రజాపాలన ఊరురా సంబరాలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, ఉచిత బస్సుప్రయాణం, రూ. 500కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు లాంటి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు దుండి రమేష్, మన్నెం నాగరాజు మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, సాంస్కృతిక సారథి టీం లీడర్లు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, డప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, రాధ, శిరీష, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది మూడు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోతు వినోద్ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోతు వినోద్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాల్లో కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. ముందస్తు అడ్మిషన్ చేసుకున్న వారికి ఫీజు డిస్కౌంట్ అని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. మార్కుల ర్యాంకుల కోసం విద్యార్థులను అదనపు స్టడీ హవర్స్ అంటూ విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో



నారాయణ, చైతన్య కాలేజీలో వరస ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో కళాశాల అనుబంధంగా రెసిడెన్షియల్ లో కళాశాలలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదని తెలిపారు. అలా నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గిరిబాబు, శ్రీను, రాము ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య
- యూటీఎఫ్ మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్

నవతెలంగాణ-తుంగతుర్తి

సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యాలయం ముందు రెండో రోజు శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇచ్చిన మాటను వెంటనే అమలు పరచాలన్నారు. ఈనెల 9 నాటికి ప్రభుత్వం స్పందించకుంటే 10వ తేదీ నుండి జిల్లా కార్యాలయాల ముందు నిరవధిక సమ్మెకు దిగుతామని తెలిపారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్ సంఘీభావం తెలియజేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని



అన్నారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.5 లక్షల సౌకర్యం కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, 61 ఏండ్లు నిండిన ఉద్యోగులకు రూ.20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గుండ్రా జోజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-పాలకవీడు

అమరజీవి గుండ్ర జోజి రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పిలుపునిచ్చారు. మండలంలోని గుడిగుంట్లపాలెం గ్రామంలో సీనియర్ నాయకుడు అమరజీవి గుండ్రా జోజిరెడ్డి నాలుగో వర్ధంతిని శనివారం నిర్వహించారు. జోజిరెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా అనంత ప్రకాష్ మాట్లాడుతూ గుండ్రా జోజిరెడ్డి, సీపీఐ(ఎం) హుజూర్నగర్ డివిజన్ నాయకునిగా, రైతు సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఉంటూ పేద ప్రజల పక్షాన పోరాడాడని తెలిపారు.ముఖ్యంగా మండలంలోని జాన్‌పహాడ్‌ప్రాంతంలో పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి తన సహచరుడు దిద్దగుండ్ల నారాయణరెడ్డితో కలిసి పార్టీ బలోపేతానికి పనిచేశారన్నారు. గ్రామంలో శత్రువుల దాడుల నుండి, దౌర్జన్యాల నుండి ఎదుర్కొని, నిలబడి పార్టీ కోసం పనిచేశారని తెలిపారు. ప్రస్తుతకాలంలో పూటకు పార్టీ మారుతున్న రాజకీయ నాయకులను చూస్తున్నామని, కానీ జోజిరెడ్డి తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన ప్రాణం పోయేంతవరకు, ఎర్రజెండా నీడన ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయం కోసం పనిచేయడం అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలకు వ్యతిరేకంగా, ప్రజల పక్షాన పోరాడడమేనన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, మాజీఎంపీటీసీ దొంగలవెంకటయ్య, నాయకులు బొడ్డుపల్లివెంకటయ్య, దిద్దకుంట్లరాంరెడ్డి, నందయ్య, అమరారెడ్డి, గుండ్ర వెంకటరెడ్డి, కుటుంబసభ్యులు కందుల సుజాత, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆడపిల్లల భద్రతపై అవగాహన



నవతెలంగాణ-గరిడేపల్లి


మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమాలను బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్స్ విద్యార్థులు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా శనివారం ఆడపిల్లల భద్రత ప్రాముఖ్యతపై అవగాహన శిబిరాన్ని గడ్డిపల్లి లోని అరబిందో పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ డిగ్రీ కోర్స్ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక సమాజంలో ఆడపిల్లల తమ భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను వారు వివరించారు. ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని సమాజంలో ధైర్యంగా ఎలా ముందుకెళ్లాలని దీంతోపాటు మహిళలకు విద్య సమాజంలో గౌరవం స్వయం నిర్వాహకత భద్రత వంటి అంశాలపై వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ డిగ్రీ కోర్స్ విద్యార్థులు అనిత, అన్విష, వర్షిత రెడ్డి, అశ్విని, దీక్షిత, దివ్య, లావణ్య, నేహా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-కోదాడటౌన్

పట్టణానికి చెందిన వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు యిమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆదివారం ఉదయం స్థానిక బస్టాండ్ ఎదురుగా గల బాలుర ఉన్నత పాఠశాలలో ఈ క్యాంపును నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ క్యాంపు యందు సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దగ్గు ,జలుబు, ఆస్తమా, కీళ్లనొప్పులు, మోకాలి నొప్పులు, చర్మ సమస్యలు తదితరాల పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యూత్ కాంగ్రెస్ మహిళా జనరల్ సెక్రెటరీగా మండల వాసి



నవతెలంగాణ-మఠంపల్లి

యూత్ కాంగ్రెస్ మహిళా జనరల్ సెక్రెటరీగా మండలంలోని తండాకు చెందిన బానోతు ప్రియాంకనాయక్‌ను నియమించినట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో యువతులను సమీకరించి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు జీరాక్స్ ప్రింటర్ మిషన్ బహూకరణ

నవతెలంగాణ-చిలుకూరు

పాఠశాల అభివృద్ధి కోసం జిరాక్స్ ప్రింటర్ మిషన్ బౌకరించడం అభినందనీయమని ఎంఈఓ గురవయ్య అన్నారు. శనివారం మండలంలోని బేతవోల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు బేతవోల్ గ్రామ ఎంప్లాయీస్ యూనియన్ తరపున రూ.25 వేల విలువగల జిరాక్స్ మిషన్ ప్రింటర్స్ బహూకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే తరాల విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయో గపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం చందా శ్రీనివాసరావు ఎంప్లాయీస్ యూనియన్ గ్రామ గౌరవ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు గడ్డం కృష్ణారెడి ,ప్రధాన కార్యదర్శి కందరబోయిన వీరస్వామి, కమిటీ సభ్యులు మంత్రి ప్రగడ శశిధర్, రామకృష్ణ, నర్సింహారెడ్డి, వీరబాబు, నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడుక్కోవడం లేదు.. బరాబర్ డిమాండ్ చేస్తున్నారు...

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతు భరోసా, రైతు రుణమాఫీ, మద్దతు ధరకు బోనస్ ఇస్తాం.. మమ్మల్ని గెలిపించండంటూ కాళ్లావేళ్లా పడి అడుక్కున్నది తామేనన్న విషయాన్ని ఏమార్చి తగుదునమ్మా అంటూ రైతులకు నీతులు చెప్పడం తుమ్మలకు తగదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కాపుగల్లు గ్రామంలో శుక్రవారం జరిగిన సభలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల్ని కించపరుస్తూ మాట్లాడిన మాటల్ని తీవ్రంగా ఖండించారు. తానూ ఒక రైతై ఉండి రేవంత్‌రెడ్డి మెప్పు కోసం పదవిని, అధికారాన్ని కాపాడుకోవడం కోసం ఇంతలా దిగజారి రైతాంగాన్ని చులకన చేసి మాట్లాడడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఇచ్చిన మాట నిల బెట్టుకోమని డిమాండ్ చేస్తున్నారు... అంతేకాని అడుక్కోవడం లేదని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రైతులు అధికార పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

గ్రామ పంచాయతీకి రెండుగుంటల జాగా వితరణ

నవతెలంగాణ-మోతే

మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన కారింగుల జానయ్య వారి తల్లిదండ్రులు రఘుపతి లింగమ్మ జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి రెండు గుంటల జాగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రంగారావు, గ్రామస్తులు నిమ్మల ప్రభాకర్ రెడ్డి, మండవ శీను, కోల ఉపేందర్, మాజీ వార్డు మెంబర్లు వెంపలి లక్ష్మారెడ్డి, కోల లింగయ్య, తాటికొండ సోమిరెడ్డి, జానయ్య, కుమారులు లింగమూర్తి, రవి పాల్గొన్నారు



ప్రభుత్వాస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేవీఎస్ ప్రదీప్, కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అక్కడ ఉన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలోబ్లడ్ టెస్ట్ చేస్తే ఐదు రోజుల వరకు రిపోర్టు రావట్లేదని ఇలా వస్తే రోగి అనేక ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని అన్నారు. తక్షణమే ల్యాబ్లలో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎక్స్‌రే ,స్కానింగ్ గదులను అదనంగా నిర్మించాలన్నారు. ఆస్పత్రిలో ఉన్న ప్రైవేటు మెడికల్ షాప్ లో బిల్లు ఇవ్వకుండా దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాతా,కోశాధికారి జయమ్మ,జిల్లా నాయకులు లక్ష్మి, పావని, శ్యామల, రేష్మ,పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, వడకాల మహేష్, సురారపు మల్లేష్,మాతంగి విజయ్, కట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌ను అరెస్టు చేయాలి



నవతెలంగాణ-కోదాడటౌన్

వెలమ కులస్తులను తీవ్ర అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వెలమ కుల అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల వెలమసంఘం నాయకులు పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీగా తరలి వెళ్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, తీగల కర్నాకర్ మాట్లాడారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సంఘ వ్యతిరేక మాటలతో రెచ్చగొట్టే ధోరణితో సమాజంలో కక్షలు పెంచే విధంగా ఎమ్మెల్యే మాట్లాడడం సరికాదన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను వెలమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే వెలమ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తీగల కరుణాకర్‌రావు, ఉపాధ్యక్షులు గుండపనేని కొండల్‌రావు, గౌరవ అధ్యక్షులు రౌతు వెంకటేశ్వరరావు, కోశాధికారి నేలవెల్లి శ్రీనివాసరావు, సభ్యులు అమరనేని శేషగిరిరావు,గుండపునేని నాగేశ్వరరావు, పందిళ్ళపల్లి పుల్లారావు, కాచవరపు కృష్ణారావు, గుండపనేని వేణుగోపాలరావు, వేనేపల్లి సత్యనారాయణ, గుండపునేని ప్రభాకర్ రావు, వేనేపల్లి చిన వెంకటేశ్వరరావు, పులిగండ్ల పాపారావు, శ్రీనివాసరావు, తీగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- పట్టణ పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేసిన వెలమ సంఘం నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

వెలమ కులస్తులను నానా దుర్భాషలాడుతూ అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పద్మనాయక వెలమ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వెలమ కులస్తులను దూషించడం సరికాదన్నారు. రాజ్యాంగ విలువల ప్రకారం నడుచుకుంటామని అధికారం చేపట్టిన ఒక శాసనసభ్యుడు మాట్లాడే భాష అది కాదన్నారు. సదరు ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పై చర్యలు తీసుకొని పక్షంలో తాము హైదరాబాదులో భారీ ర్యాలీ



నిర్వహించి టీపీసీసీకి వినతిపత్రం అందజేయడంతో పాటు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమ అసోసియేషన్ నాయకులు కోదాటి మాధవరావు, మంచికంటి హనుమంతరావు, గోరుగంటి వాసుదేవరావు, గుజ్జ నాగేశ్వర్ రావు, సుదర్శన్, భరత్, రవీందర్ రావు, మాధవరావు, గోపాల్ రావు, పాపారావు, అశోక్, సత్యనారాయణ, ఫి రోజ్ కుమార్, సురేష్ రావు, లక్ష్మణ్ రావు, సుధాకర్ రావు, నవీన్ రావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాడటౌన్

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే కోదాడ కోర్టులలో నిర్వహించే లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోదాడ సీనియర్ సివిల్‌జడ్జి, మండల న్యాయ సేవా ధికార సంస్థ చైర్మెన్ కె.సురేష్ కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ వున్న కేసులలో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్‌అదాలత్ నిర్వహణపై శనివారం కోదాడకోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు అధ్యక్షతన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు.రాజీ పడదగిన కేసులలో ఇరు వర్గాలు రాజీ పడి తమ కాలాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవకడమే కాక, వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కే. భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రాంరెడ్డి, ఏపీపీలు సిలివేరు వెంకటేశ్వర్లు, కల్యాణి, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్‌బాబు, తాటిమురళీ, నాళం రాజన్న, మందా వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరావు, హేమలత, కోదండపాణి, దొడ్డ శ్రీధర్, జూనియర్ న్యాయవాదులు శరత్‌కుమార్, ఆవుల మల్లికార్జున్, పెద్దబ్బాయి, ఎస్ఐలు రంజిత్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ఏఎస్ఐ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీలలో పోలింగ్ కేంద్రాల జాబితా

నవతెలంగాణ-మునగాల

మండలం పరిధిలోని 22 గ్రామ పంచాయతీల పోలింగ్‌కేంద్రాల ముసాయిదా జాబితాను మండల ప్రజా పరిషత్,అన్ని గ్రామ పం చాయతీలలో ప్రచురి ంచినట్లు ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జాబితాను ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలో 22 గ్రామపం చాయతీలో మొత్తం 210 వార్డులు ఉన్నా యన్నారు. మొత్తం 36,971మంది ఓటర్లు వున్నారని చెప్పారు.యిం దులో 18,028 పురుష ఓటర్లు, 18,943 స్త్రీ ఓటర్లని తెలిపారు. 200 ఓటర్లతో 139 పోలింగ్ స్టేషన్లు, 200 నుండి 400 ఓటర్లతో 68 పోలింగ్ స్టేషన్లు, 400 ఓట్లు పైగా వున్న ఓటర్లకు 3 పోలింగ్‌స్టేషన్లను కలెక్టర్ ఆమోదంతో మొత్తం 210 పోలింగ్ స్టేషన్లను గుర్తించామన్నారు. ఇటి ముసాయిదా పోలింగ్ స్టేషన్‌లలో పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు వుంటే వెంటనే రాతపూర్వకంగా అంద జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రమేష్‌దీన్‌దయాల్, మండల పంచాయతీ అధికారి దారా శ్రీనివాస్,వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఇంజన్ ఆయిల్ చోరీ

నవతెలంగాణ-చిలుకూరు

చోరీకి గురైన ట్రాక్టర్ ఇంజన్ ఆయిల్ జరిగిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. చిలుకూరు మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ దగ్గర ఎదురుగా ఉన్న సొంత ఇల్లు ఇదే గ్రామానికి చెందిన బెల్లంకొండ రాధాకృష్ణ సొంత ట్రాక్టర్ 30 ఏండ్ల నుండి ఇంటి ముందుండడంతో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌లో ఉన్న ఇంజన్ ఆయిల్ 8 లీటర్లు అందాజగా రూ. 3500 ఆయిల్ తీసుకొని పోవడంతో చోరీకి గురైన సంగతి తెలవక బెల్లంకొండ రాధాకృష్ణ ట్రాక్టర్ స్టార్ట్ చేసుకుని తన సొంత పొలం వద్దకు వెళ్ళగానే ఒక్కసారిగా ఇంజన్ ఆయిల్ లేకపోవడంతో ఇంజన్ పట్టేయడంతో దాదాపుగా లక్ష రూపాయల వరకు భారీ నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిలుకూరు మండలకేంద్రంలోని నడిసెంటర్‌లో ఇంజన్ ఆయిల్ దోపిడీకి గురికావడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయంలో మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఉన్నా గతంలో టూవీలర్ బైక్‌లో పెట్రోల్ తీసుకొని గుర్తుతెలియని వ్యక్తులు వెళ్లారు ఇప్పటికైనా పోలీస్ శాఖ వీధి నిర్వహణలో తగు జాగ్రత్తలు పలువురు కోరుతున్నారు.

మాజీ ఎంపీపీ జనార్ధన్ మృతి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మాజీ ఎంపీపీ(సీపీఐ(ఎం)) కాటం రాములు మృతి చెందిన రెండు రోజుల వ్యవధిలోని మరో మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంచికంటి జనార్ధన్(82) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మంచికంటి జనార్ధన్ 2001లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో వాయిల్లపల్లి ప్రాదేశిక నియోజకవర్గం నుంచి గెలుపొందారు. కాంగ్రెస్ నుంచి ఎంపీపీగా ఎన్నికై 2001 .నుంచి 2006 వరకు కొనసాగారు.1990లో జరిగిన మొట్టమొదటి ఎంపీపీ డైరెక్టర్ ఎన్నికల్లో ఓటమికి గురయ్యారు.2001లో తిరిగి ఎంపీపీగా ఎన్నికయ్యారు.మంచికంటి జనార్ధన్ కొంతకాలంగా అనారోగ్యానికి గురై వైద్యచికిత్సలు పొందుతున్నారు.ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు.శనివారం ఆయన అంత్యక్రియలు చౌటుప్పల్‌లోని తన గృహంలో నిర్వహించారు. అంత్యక్రియల్లో చౌటుప్పల్, నారాయణపురం మండలానికి చెందిన కాంగ్రెస్,ఇతర పార్టీలకార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మనోహర్



నవతెలంగాణ-చౌటుప్పల్

సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ సూచించారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి ప్రాథమికఆరోగ్యకేంద్రాన్ని ఆయన సందర్శించారు.రిజిస్టర్లు తనిఖీచేశారు. రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. నారాయణపురం, తంగడపల్లి ఆరోగ్య ఉపకేంద్రాల్లో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్‌పీలతో సమీక్షా సమావేశం నిర్వహి ంచారు.ఆన్‌లైన్ డేటా ఎంట్రీ వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, సత్యనారాయణ, ఝాన్సీ, ఇస్తారి, సౌజన్య, ఇందిర, ఉమారాణి పాల్గొన్నారు.

ఆటో బంద్ తాత్కాలిక వాయిదా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీతో నేడు (శనివారం) నిర్వహించనున్న ఆటో బంద్ తాత్కాలికంగా వాయిదా వేసినట్టు ఏఐటీయూసీ అనుబంధ ఆటో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ఇమ్రాన్ తెలిపారు.శనివారం భువనగిరి పట్టణంలో నిర్వహించిన ఆటో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం అనంతరం ఆటో కార్మికులు సమస్యల పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో నిన్న రాత్రి జరగవలసిన చర్చలకు పొన్నం ప్రభాకర్ అందుబాటులో లేనందున సీపీఐ ఎమ్మెల్యే,ఏఐటీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కి ఫోన్ చేసి మాట్లాడి సమ్మెను విరమింప చేయమని కోరారు. 10 తేదీ తర్వాత ప్రత్యక్షంగా ఆటో సంఘాలతో చర్చలు జరిపి పరిష్కరిస్తానని హామీని ఇచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిన్న రాత్రి 9.00 గంటలకు ముగ్దుమ్ భవన్‌లో ఆటో సంఘాల జేఏసీ సమక్షంలో విషయాన్ని తెలియజేశారు.కనుక త్వరలో తెలంగాణ ఉద్యమ నాయకులు ఎం.ఎల్.సి ప్రొఫెసర్ కోదండరాం, కూనంనేని సాంబశివరావు సమక్షంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం మూలంగా ఆటో సమ్మె వాయిదావేశామన్నారు.నేటి ఆటో బంద్ గురించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరిగిందని, ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో మళ్లీ బంద్‌కు పిలుపునిచ్చి ఆందోళనాకార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గన బోయిన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు ఎడ్ల నరేష్, గణేష్, అశోక్, రాజు, బాలకృష్ణ, ఉపేందర్, బాలయ్య, బాబు, కృష్ణ, నరసింహ, బాలరాజు, రాము, రవి పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ఆలేరు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య బీసీ కోటాలో మంత్రి పదవి ఇవ్వాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు దొనికెన వెంకటేశ్‌యాదవ్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతూ ప్రజలలో మమేకమై బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు.ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిత్యాసర వస్తువులు బియ్యము కూరగాయలు పంపిణీ చేయడమే కాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులు సమస్యలు ఉన్నవారిని బీర్లా ఫౌండేషన్ ద్వారా అంబులెన్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వ,ప్రయివేట్ ఆస్పత్రులకు తరలించి ఆర్థికంగా సహాయం చేస్తూఎంతోమంది ప్రాణాలను కాపాడి పేద ప్రజల నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు.గత ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి ఆయనకు 50వేలకు పైగా మెజార్టీ వచ్చిందన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా రాపోలు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జూల మహేందర్

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజపేట మండల శాఖ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా రాపోలు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా జూల మహేందర్ ,ఉపాధ్యక్షులుగా దార్ల రామకృష్ణ,కిలారీ ధనలక్ష్మి ,కోశాధికారిగా ఎంఏ.అఖిల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు మెతుకు సైదులు, ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జూకంటి కరుణాకర్ వ్యవహరించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతామన్నారు.పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ కమిటీ నివేదికను తెప్పించుకొని కొత్త పీఆర్సీని అమలు చేయాలని, 10,000 పిఎస్ హెచ్‌ఎం పోస్టులను వెంటనే ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు.

రాజపేటలో ఎస్‌ఎస్‌ఈకో మోటార్స్ షో రూమ్ ప్రారంభం

తెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలో ఎస్ఎస్‌ఈకో మోటార్స్ కంపెనీ వారి ఎలక్ట్రిక్ స్కూటీ షో రూమ్‌ను శనివారం బీమగోని శివగౌడ్, ఎంబీ భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంపెనీ తరపున నల్ల సుభాషిణి ప్రారంభించారు. శివగౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతగానో తోడ్పడతాయని, మధ్యతరగతి వారికి డబ్బులు చాలా వరకు ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు, సంపత్‌రెడ్డి, సట్టు తీరుమలేష్,బూర్గు శేఖర్‌రెడ్డి, సంధిలా భాస్కర్‌గౌడ్, సురేందర్ సోమసాని, ఎర్రగోకుల జశ్వంత్, జంగిటి కనకయ్య కట్కూరి రమేష్ ,బత్తిని యాదగిరిగౌడ్, గాడిచర్ల క్రిష్ణ, తౌటి బాలకిషన్, ప్యాట మల్లేశం, కొంతం స్వామి, బచ్చల మహేష్, గొల్లపల్లి మల్లేష్, ఎర్రగుంట ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలపరిధిలోని ఆరెగూడెం,కాట్రేవు జిల్లా మండల పరిషత్ పాఠశాల 310 విద్యార్థిని విద్యార్థులకు దివిస్ ఆధ్వర్యంలో శనివారం హెల్త్ చెకప్‌లు నిర్వహించారు.అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వేణుగోపాల్,లక్ష్మణాచారి, దివిస్ ప్రతినిధులు సాయికృష్ణ పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం

నవతెలంగాణ-వలిగొండరూరల్

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని సీపీఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య అన్నారు. మండలంలోని నర్సాపురం గ్రామ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి నార్కట్పల్లి మచ్చగిరి అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ నయీమ్, శాఖ సభ్యులు వడ్డేపల్లి లక్ష్మమ్మ, కూరెళ్ళ దేవేందర్, యాదయ్య, చందు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-రామన్నపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా శనివారం రామన్నపేట మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి రామన్నపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూచబోయిన మల్లేశం నాయకులు సాల్వేర్ అశోక్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షగట్టి ఎలాంటి కారణం లేకుండా అరెస్టులు చేసి స్టేషన్లలో ఉంచడం ధర్మం అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎండి అమెర్, నాయకులు మిర్యాల మల్లేశం, లవణం రాము, జాల అమరేందర్‌రెడ్డి, నల్ల సైదులు, బాసాని రాజు, రేముడాల వెంకటేష్, నర్సింహ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల చేస్తున్న నిరసన దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు ఉమా, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, జిల్లా అధ్యక్షులు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మినర్సింహా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు మంగా పాండరీ, ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

15న సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభల ఈ నెల15న చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.శనివారం సీపీఐ(ఎం) భూదాన్‌పోచంపల్లిలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.డిసెంబర్ 15,16,17వ తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడిన నుండి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం, విద్యా వైద్యం, ఉపాధి అందరికి అందించాలని, ప్రాజెక్టులు పూర్తి చేయాలని, మూసీ జల కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణాజలాలు అందించాలని కోరారు.స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఈ మూడు రోజులు నిర్వహిస్తున్న మహాసభలలో మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు.సభకు ముఖ్యఅతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనమండలి సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొంటున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బహిరంగ సభను జయప్రదం చేయాలని గోడపత్రికను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు కొడె బాల్ నర్సింహ, వడ్డెపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య కొనమోని కృష్ణ , బెతి కమలమ్మ, పార్టీ సభ్యులు ఎలగందుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రాచీన హస్తకళలను కాపాడాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చేనేత కార్మికులు తయారు చేస్తున్న హస్త కళలను అధ్యయనం చేయడానికి హైదరాబాదులోని అర్పిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం, దండుమల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్క్‌లను శనివారం సందర్శించారు. కొయ్యలగూడెంలో ప్రకృతిరంగులతో వస్త్రాలను తయారు చేసే విధానాన్ని దుద్యాల శంకర్ వారికి వివరించారు.ప్రకృతి నుంచి రంగులను సేకరించే పద్ధతిని,వాటితో పర్యావరణహితంగా వస్త్రాలకు రంగులను అద్దే విధానాన్ని విద్యార్థులు



అధ్యయనం చేశారు.మల్కాపురం టెక్స్‌టైల్ పార్కులోని 'మిమీ క్రాఫ్ట్' హస్త కళలకేంద్రాన్ని విద్యార్థుల బృందం సందర్శించింది.ప్రాచీన హస్తకళలైన బాతిక్,స్క్రీన్,బ్లాక్,టై అండ్‌డై పద్ధతుల్లో వస్త్రాలపై డిజైన్లు వేయడాన్ని విద్యార్థులకు ప్రముఖఫ్యాషన్ డిజైనర్ కే.కృష్ణమూర్తి వివరించారు.ప్రాచీన హస్తకళలను కాపాడి ముందు తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ యూనిట్‌ను ప్రారంభించినట్టు వివరించారు.ఈ సందర్శనలో ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్ ఫ్యాకల్టీలు ఎం.సరిత,జె.రచిత,జి.రక్షిత పాల్గొన్నారు.

నేడు మండలకేంద్రంలో సీపీఐ(ఎం) బైక్ ర్యాలీ

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) సమావేశం పార్టీ ఆఫీసులో ఉదయం 8 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు అన్నారు. అనంతరం చౌటుప్పల్‌లో జరిగే పార్టీ జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు,పార్టీ శ్రేణులు అందరూ హాజరు కావాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కల్లూరి మల్లేశం, నాయకులు బొలగాని జయ రాములు పాల్గొంటారన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బొమ్మలరామారం హవా

నవతెలంగాణ-బొమ్మలరామారం

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బొమ్మలరామారం మండలం నుంచి అత్యధికం మెంబర్‌షిప్ చేసి జిల్లాలో మొదటి స్థానంలో ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.



శనివారం యాదగిరిగుట్టలో యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ కమిటీలో అత్యధిక పదవులు సాధించడంలో పాటు జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. బొమ్మలరామారం మండలానికి వచ్చిన జిల్లాస్థాయి నియోజకవర్గస్థాయి పదవులు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రెండు,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఒకటి ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రెండు,ప్రధాన కార్యదర్శులు రెండు ఉన్నాయని తెలిపారు.యువజన కాంగ్రెస్ నాయకులు గెలుపు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చంద్రయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంజోజి చంద్రయ్య శనివారం మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ పట్టణకమిటీ ఆధ్వర్యంలో సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, నకిరేకల్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు మోటే రమేష్, యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నాసర్, కేశవదాస్ వెంకటేశం, రామిణి రమేష్, కోటసుధాకర్, మహబూబ్‌అలీ, గొలుసులప్రసాద్, బండలింగస్వామి, లవణం సాయికుమార్, పల్లపురవి, శ్రీశైలం, అయోధ్య, ఉదయ్‌కుమార్, నాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ బహూకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు, కంప్యూటర్ విద్యను అందించడం కొరకు ఆన్‌లైన్ విద్యావిధానంపై అవగాహన కలగడం కోరకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ ఆకులవేణు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమక్షంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒక కంప్యూటర్ దానికి సంబంధించిన పూర్తి సేట్ట్ ను సంస్థ ద్వారా అందజేశారు. మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కోండ్రాజు వెంకటేశ్వరరాజు మాట్లాడారు.



ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు కుళ్ళ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి తుంగకుమార్ , కోశాధికారి చిక్క శ్రావణ్ కుమార్, సంస్థ సభ్యులు పేరపు శ్రీశైలం , కందడి ప్రకాష్‌రెడ్డి, మాలోత్ శ్రీనునాయక్, బండి శ్రీనివాస్, గల్మ రాజిరెడ్డి, జుకంటి రమేష్ , కంఠి మధు, అంగడి ఆంజనేయులు, గొట్టం విజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండల పరిధిలోని మాదాపూర్ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ కొమిరిశెట్టి నరసింహులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కోరారు.శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల గురించి మాట్లాడారు.మాధపురం గ్రామ అభివృద్ధిపై చర్చించారు స్కూల్ ఆడిటోరియం, అదనంగా నాలుగు తరగతి గదులు మంజూరు చేయాలని కోరారు.మాదాపూర్ గ్రామంలోని ఎస్సీకాలనీలో మినీఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు.వీటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన నిధుల నుండి ఇస్తానని గ్రామాభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి

- సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

జిల్లా రైతాంగానికి సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ పనులను నిర్ణయిత సమయం లోపల పూర్తి చేయాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి కోరారు.శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.నిర్ణీత సమయంలోపు ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్టులకు డీపీఆర్ పూర్తిచేసి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.మునుగోడు నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు కూడా నీరందించే బ్రాహ్మణవెల్లెంలప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించడం అభినంద నీయమన్నారు.ఎస్ఎల్బీసీలో రెండుటన్నెల్ ద్వారా నీటిని అందిస్తామని సీఎం చెప్పడం సంతోషకరమన్నారు.రెండు మూడు సంవత్సరాల లోపే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. మునుగోడు నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలు బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ద్వారా లబ్ది పొందే జాబితా నుండి తొలగించారని వాటిని కూడా కలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవిస్తామని తెలిపారు.డిసెంబర్ 26న పార్టీ 100 ఏండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా నల్లగొండలో 50వేల మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదన్నారు.స్వాతంత్ర అనంతరం సైతం నిర్బంధాలు, జైలు జీవితాలు అనుభవించిన వారిలో కమ్యూనిస్టు నాయకులే అధికమన్నారు.ఎలాంటి చరిత్ర లేని పార్టీ నాయకులు నేడు పోజులు కొడుతున్నారన్నారు.దేశ నిర్మాణం భూ పంపిణీలో కమ్యూనిస్టుల పాత్ర అమోఘమైందని గుర్తు చేశారు.సీపీఐ100 సంవత్సరాల చరిత్రను తెలియజేసేందుకు డిసెంబర్ 30 నుండి సంవత్సరం పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,జాతీయ నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి,పలువురు ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, అంజాచారి, కే.శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, పల్లెమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాంపై ఉన్నతవిద్యాధికారుల విచారణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల వద్ద అదనపు డబ్బులు వసూలు చేస్తున్నడని ఆరోపణలు ఎదుర్కొంటుండగా, శనివారం ఉన్నత విద్యాశాఖ అధికారులు ఆయనపై కళాశాల ఆవరణలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువు కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ కళాశాల నడుపుతున్నారని,ప్రిన్సిపాల్ రాజారాం అదనపు ఫీజుల పేరుతో ప్రైవేట్ కళాశాల స్థాయిలో విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు



వసూలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నుండి వసూలు చేసిన అదనపు డబ్బులను తిరిగి చెల్లించాలలేని, ప్రిన్సిపాల్ పై విచారణ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. విచారణకు వచ్చినటువంటి ఉన్నత విద్యాధికారులు ప్రిన్సిపాల్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ ఫీజులు,స్కాలర్‌షిప్‌లు అప్లై చేయని వాళ్ళు ఫీజులు కడతారని, స్కాలర్‌షిప్ అప్లై చేసిన విద్యార్థుల నుండి కూడా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు.మొదటి సంవత్సరంలోనే అడ్మిషన్ అయినప్పుడు స్పెషల్ ఫీజులు తీసుకుంటారని, పదేండ్లుగా ఎన్నడూ లేని విధంగా ఏ ప్రిన్సిపాల్ వచ్చినా గాని స్పెషల్ ఫీజు తీసుకోలేదని చెప్పారు. ఇటీవల ప్రిన్సిపాల్‌గా విధులలో చేరిన రాజారాం మాత్రం స్పెషల్ ఫీజు గానే పేరు చెప్పి విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.విద్యార్థుల నుండి వసూలు చేసిన డబ్బును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను, విప్లవ్‌కుమార్, శరణ్య,దీప్తి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీ పర్రే మైసమ్మ కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక రోడ్డు శ్రీ పర్రే మైసమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా, శనివారం నుండి ప్రాణ ప్రతిష్ట, అమ్మవారి కల్యాణమహోత్సవ వేడుకలు పంబాల పంతులు బాల నరసింహ,రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. క్రోధినామ సంవత్సర మార్గ



మాస, తిథి ,షష్టి శనివారం ఉదయం 11 గంటలకు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు పూజలు నిర్వహి ంచారు. సాయంత్రం 6:30 నిమిషాలకు జలంతో అమ్మవారి జలా బివాసం, దాన్యాబివాసం పుష్పాదివాసం, పుష్ప విలాసం జరిపారు. రాత్రి 9:30 గంటలకు పర మైసమ్మ కథ జరుపుతూ ,అమ్మవారి మహిళలు తీయడం తీయబడతాయని అర్చకులు తెలిపారు. ఎనిమిదో తేదీ ఆదివారం తెల్లవారుజామున 3:40 నిమిషాలకు పర్రె మైసమ్మ కల్యాణం భక్తుల సమక్షంలో నిర్వహిస్తారు. ఉదయం 8:30 గంటలకు అమ్మవారికి నాగవెల్లి పెద్దపట్నం వేస్తారు. ఆ భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి బలిచ్చి బలి ఇచ్చి గుమ్మడికాయలు కొట్టి, గావుపట్టి పండుగ నిర్వహిస్తారు. ఆలయం రంగులతో తీర్చిదిద్దారు.ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తి పాటలతో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

విద్యుద్ఘాతంతో మహిళమృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

సంపు నీళ్లను మిద్దె మీద ట్యాంకులోకి ఎక్కించడానికి మోటర్ ఆన్ చేయగా షార్ట్ సర్క్యూట్ తో మహిళ మృతి చెందిన ఘటన జరిగిందని చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మన్మథకుమార్ తెలిపారు.మృతురాలు చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి ప్రాంతానికి చెందిన చింతల భారతమ్మ(50)కూలి పనులు చేస్తుంటుంది.శనివారం ఉదయం 8 గంటల 30 నిమిషాల ప్రాంతంలో మృతురాలు ఉంటున్న ఇంటిలో సంపులో ఉన్న నీటిని వాటర్‌ట్యాంకుకు ఎక్కించడానికి మోటార్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమైంది.ఆమెను చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గుండాల



మండలంలోని పెద్ద పడిశాల గ్రామానికి చెందిన కావటి నర్సయ్య కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు.శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం కాంగ్రెస్ నాయకుల సహకారంతో రూ.5 వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల ఆంజనేయులు,మాజీ జెడ్పీటీసీ కొందూరి విజయలక్ష్మి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రసాద్ మాజీ వార్డు సభ్యులు ఆకుల మహేందర్ నాయకులు మట్టగజ్జల లింగమల్లు,జక్కుల శ్రీను,మల్లెబోయిన భిక్షం,కోడెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ఆలేరు మండలఅధ్యక్షులుగా ఎన్నికైన బండపల్లి మహేష్‌ను ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.



కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాదె సోమిరెడ్డి, బండ వీర మల్లయ్య, అమృతం బాలరాజు, దూడల రమేష్, మామిడాల అశోక్, మేకల చంద్రశేఖర్, కుమ్మరిండ్ల, బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు బెడ్‌షీట్స్ పంపిణీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు కలెక్టర్ హనుమంతరావు 3000 బెడ్‌షీట్స్‌ను పంపిణీ చేశారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ హనుమంత రావు, గోపాల్ అగర్వాల్ ఉదార స్వభావంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు



బెడ్ షీట్స్ ఉచితంగా అందించినట్లు తెలిపారు. కలెక్టర్ అన్ని సంక్షేమ శాఖల అధికారులకు బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. ట్రైబల్ హాస్టళ్లకు 528 , బీసీ వెల్ఫేర్ హాస్టళ్లకు 1007, ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్లకుకు 100, కేజీబీవీ మోడల్ స్కూల్ లకు 1365 బెడ్ షీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరావత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండలంలోని పిల్లిగుండ్ల తండాలో వీధి దీపాల సమస్య ఉందని తెలుపగానే తండాకు 30 ఎల్‌ఈడి లైట్లును ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అందజేశారని శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల సమస్యలు తెలుసుకున్న ప్రభుత్వమన్నారు.వీధి దీపాలకు సహకరించిన మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేష్‌కు ప్రత్యక్ష ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | డిసెంబర్ 08, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు సెమినార్



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న హింసను హరికట్టాలని శనివారం పట్టణకేంద్రంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా 2 టౌన్ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలు వృద్ధులపై జరుగుతున్న లైంగికదాడులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఉచిత బస్సు స్వాగతిస్తున్నాం కానీ బస్సుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని గ్రామాలకు బస్సులు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని బస్సులను నడిపించాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గాదే పద్మమ్మ, ఐద్వా టౌన్ కమిటీ ఉపాధ్యక్షురాలు నేరెళ్ల కృష్ణవేణి, సహాయ కార్యదర్శి నేరెళ్ల సరిత, ఐద్వా నాయకురాళ్లు జానకమ్మ, కీర్తి, అచ్చమ్మ, ఎస్.కె.అనీఫా పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణానికి చెందిన జట్ట మోని సురేష్ ప్రమాదవశత్తు కిందపడి మృతి చెందాడు. శనివారం హెల్పింగ్ ఫండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంస్థ నిర్వాహకులు కూన భానుచందర్ సురేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, హెల్త్ ఫార్మసీ నిర్వాహకుల మళ్లీ కంటి ఆంజనేయులు, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి ,దాసరి మల్లయ్య, దోమల కనకయ్య, నక్కెర



పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- **టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి**

నవతెలంగాణ-భువనగిరి

రెండేండ్లుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ కుబేర్ లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభల సన్నాహక సమావేశం శనివారం భువనగిరిలో జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ రెండేండ్లుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, పెన్షన్,టీఎస్‌జీఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి



పడిన నాలుగువాయిదాల డీఏలను వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు.జీఓ 317ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డీఈఓ, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నెల 28,29,30వ తేదీల్లో నల్లగొండలో జరిగే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఆదివారం ఆలంపూర్‌లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య, జిల్లా నాయకులు మెతుకుసైదులు, కె.రాజగోపాల్, బి .ముత్యాలు, కె.శ్రీనివాస్, కె.రవికుమార్, స్వామి, సుధర్మారెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి రాజన్న కృషి

- **ఏడాదిలో రూ.578 కోట్ల నిధుల మంజూరు చేసిన రాజగోపాల్‌రెడ్డి**
- **ప్రజా పాలనలో పరుగులు తీస్తున్న మునుగోడు**
- **ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు**

నవతెలంగాణ-మునుగోడు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే పట్టు వీడని విక్రమార్కుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 578 కోట్ల నిధులను నియోజవర్గ అభివృద్ధికి మంజూరు చేయించడంతో ప్రజా పాలనలో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీసే విధంగా పాలన కొనసాగిస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు .కలత చెందిన ప్రజల కంటనీరు తీర్చే విధంగా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి నియోజకవర్గ ప్రజల మనలను పొందుతున్నారు .

ఏడాదిలో నియోజవర్గ అభివృద్ధికి 578 కోట్ల నిధులు మంజూరు..

నియోజవర్గంలోని ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణానికి 135 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు .యంగ్ ఇండియా ఇంటి గ్రేటేడ్ గురుకుల పాఠశాల నిర్మాణం కు 250 కోట్లు.లో వోల్టేజీ , లూజ్ లైన్ల విద్యుత్ సమస్యల పరిష్కారానికి 57 కోట్లు నిధులు మంజూరు. సీసీ రోడ్ల నిర్మాణంకు 9 కోట్ల 75 లక్షల నిధులు మంజూరు ..23 నూతన గ్రామపంచాయతీల నిర్మాణం కోసం నాలుకోట్ల అరవై లక్షల నిధులు మంజూరు.పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి 100 కోట్ల 31 లక్షల నిధులు మంజూరు.

అంగన్వాడి కేంద్రాల నూతన భవన నిర్మాణానికి 84 లక్షల నిధులు నిధులు మంజూరు.పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణానికి 100 కోట్ల 31 లక్ష మంజూరు.సీఎం సహాయ నిధి కింద పేద ప్రజల వైద్యానికి మూడు కోట్ల 26 లక్షలు , సీఎం సహాయ నిధి కింద ముందస్తు వైద్య చికిత్స కోసం మూడు కోట్ల 61 లక్ష మంజూరు. ప్రత్యేక అభివృద్ధి నిధులు 10 కోట్లు మంజూరు చేశారు.



పట్టు వీడని విక్రమార్కుడు మా రాజన్న..

పేరు: కుంభం శ్రీనివాస్ రెడ్డి డిసిసిబి చైర్మన్ నల్గొండ..

మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నియోజకవర్గంను రాష్ట్రంలోనే దిక్సూచిగా తీర్చిదిద్దాలన్నదే మా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన యంగ్ ఇండియా ఇంటి గ్రేటేడ్ గురుకుల పాఠశాల ను పట్టు వీడని విక్రమార్కుడిలా పాఠశాలను తీసుకొచ్చారు. ఆ రోజే రాజన్న పట్టుదల గురించి ప్రజలకు అర్థమైంది.

పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

- **మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

పీఆర్‌టీయూతేనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మద్దతు కోసం ఆ సంఘం మిర్యాలగూడ డివిజన్ స్థాయి సమావేశాన్ని శనివారం అబ్బాస్ ప్రాథమిక పాఠశాలలో అర్బన్ శాఖ అధ్యక్షులు మునగాల రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు బిక్షం గౌడ్‌తో కలిసి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం లో అనేక జీవోలు తెచ్చి పెట్టడం, మహిళా ఉపాధ్యాయులకు 5 స్పెషల్ సెలవులు ఇప్పించడం, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ సెలవులు ,మెటర్నిటి సెలవులు, ఇలా అనేక సమస్యలను పరిష్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు బాలాజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, నరసింహ నాయక్, గోపి, కాశయ్య, యాదగిరి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కందిమల్ల వెంకటరెడ్డి, చాడ శ్రీనివాసరెడ్డి, వంగాల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అశోక్, సైదిరెడ్డి, కిషోర్, రంగారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, సత్యనారాయణ, కొప్పోజు శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.



కార్మికుల పక్షాన ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కార్మికుల పక్షాన ఐఎన్‌టీయూసీ కలిసొచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ అన్నారు శనివారం హైదరాబాదులోని రవీంద్రనగర్‌లో జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు కార్మికుల హక్కులు పనిదినాలు, కార్మిక చట్టాలు, వారి సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థ తదితర కార్మికులు వివిధ పరిశ్రమలలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన కూలంకషంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐన్‌టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక సమస్యలను గాలికి వదిలి కార్మిక చట్టాలను కొన్నింటిని రద్దు చేయడం దుర్మార్గమన్నారు దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలన్ని ఒకే వేదిక పైకి వచ్చి కేంద్రం అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింతకాయలరాము, బెల్లంకొండ గురువయ్య, మేళ్లచెరువు మొక్కంటి పాశం, రామరాజు, మద్దం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్షా అభియాన్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సర్వశిక్షా అభియాన్‌లో పని చేస్తున్న అన్ని విభాగాల సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 10 నుండి నిరవధిక సమ్మె చేపడతామని సిబ్బంది శనివారం స్థానిక ఎంఈఓ ఎల్.బాలునాయక్ కు సమ్మె నోటీసు అందజేశారు. అభియాన్ కింద గత 20 సంవత్సరాలుగా సీసీఓ, ఎంఐఎస్ -సిఓ, కెజివిబి, ఐఈఆర్పి, సిఆర్పిలు, పిటిఐ తదితర పోస్టుల్లో కాంట్రాక్టు ఉద్యోగాల్లో పని చేస్తున్నారని, ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అభియాన్ ఉద్యోగులు నిరంజన్, జి.హరిత, పి.సైదా, నాగేందర్, గోవర్ధనచారి, రామకృష్ణ, వంశీకిరణ్, రామకృష్ణ, ఉమాశంకర్ పాల్గొన్నారు.

ప్రజలను సీఎం సభకు తరలించడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-మాడుగులపల్లి

ప్రభుత్వాధికారులపై ఒత్తిడి పెట్టి ప్రజలను సీఎం సభకు తరలించడం అప్రాజాస్వామికమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు వస్తున్న సందర్భంగా ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను, యాజమాన్యాలను భయపెడుతూ పాఠశాలలకి అనధికారికంగా డిఈఓ, జిల్లా రవాణా అధికారి చే బెదిరింపులకు దిగి పాఠశాల బస్సులను కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు జనాన్ని తరలించడానికి ఉపయోగించడము పూర్తిగా చట్ట వ్యతిరేకమన్నారు.ప్రభుత్వ అధికారులు రేవంత్ రెడ్డి సభ కోసం ప్రైవేట్ పాఠశాలలు బందు చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో,ఏపీఎం ఆధ్వర్యంలో మహిళా సంఘాల మహిళలను సభకు తీసుకెళ్లడానికి పంచాయతీ సెక్రెటరీలకు హుకుం జారీ చేసి బెదిరించి సభకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు భయపడి ముందస్తు అరెస్టు లు చేయిస్తూ సమాజంలో భయోత్పాతం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ యస్ జిల్లా నాయకులు పోకల రాజు, ఆగ మోత్కూర్ మాజీ సర్పంచ్ ఆగ అఫ్జల్, సీతియా తండా బాజీ సర్పంచ్ వాంకుడోత్ సుధాకర్ మండల సర్పంచ్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం**

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఎన్నికల ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, కానీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించి, రకరకాలకారణాలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ అందరికీ మాఫీ చేయాలని, మాఫీ చేసి ఎంతైతే మాఫీ అయిందో తిరిగి అంతా పంట రుణం ఇవ్వాలని ప్రభుత్వానికోరారు. గృహలక్ష్మీ పథకం కిందమహిళలకు2500 రూపాయలుఇస్తామన్న హామీ ఏమైందనిఆయన ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ నేటికీ అమలు కాలేదని, వ్యవసాయ కార్మికులకు నెలకు 1000 వేలు రూపాయల చొప్పున సంవత్సరానికి 12000 వేలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ ను ఆమోదించాలని, పర్యావరణ, అడవి శాఖ అనుమతులు ఇవ్వాలని, ప్రాజెక్టుల కు అవసరమయ్యే నిధులనుకేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చండూరు మండల కార్యదర్శిజెర్రిపోతుల ధనుంజయ,సిపిఎం చండూరు మండల కమిటీ సభ్యులువెంకన్న,చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన కాదు.. ఇది రాక్షస పాలన

- **బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య**

నవతెలంగాణ-తుంగతుర్తి



ఇందిరమ్మ రాజ్యమంటూ ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, కేసులు, నిలదీస్తే బెదిరింపులతో రాక్షసపాలన కొనసాగిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటి కొండ సీతయ్య అన్నారు. ఏడాది కాలంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సత్తా ఏమిటో తేలిపోయిందని, ఏమి సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య విమర్శించారు.శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరం గడవకముందే 600 మంది రైతులు మరణించినందుకా?, 130 మంది మహిళలపై లైంగికదాడులు జరిగినందుకా ?, 30 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా? ,48 మంది విద్యార్థులు మరణించినందుకా సంబరాలు అని ప్రశ్నించారు?. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలను కేసీఆర్ హయాంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో అద్భుతంగా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నరకకూపాలుగా మార్చిందన్నారు.గురుకులాలు నిర్వీర్యం కావడానికి, విద్యార్థులు చనిపోవడానికి, గురుకుల అద్దెభవనాలకు తాళాలు పడటానికి కారకులు ఎవరు? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో గురుకుల విద్యార్థులను తాము"ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.... మీరు పాడె ఎక్కిస్తున్నారని' ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖతో పాటు సంక్షేమశాఖ,గిరిజన శాఖ, మైనార్టీ శాఖలు ముఖ్యమంత్రి నిర్వహణలో ఉండి కూడా జరుగుతున్న నిర్లక్ష్యం,అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రి నిర్వహించే శాఖల పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా శాఖల పనితీరు గురించి చెప్పాల్సిన పని లేదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు దిశగా పనిచేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులకు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,తునికి సాయిలుగౌడ్,కడారిదాసు,ఉప్పులనాగమల్లు,గోపగాని వెంకన్న,గుడిపాటి వీరయ్య తాటిపాములసుధాకర్ పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

- **బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య**

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

పార్లమెంటులో బీసీబిల్లు పెట్టాలని, దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికలలో బీసీలకు 42శాతం కేటాయించాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. భువనగిరి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆగమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారని,కానీ బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 ఏండ్లుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు.దేశంలో బీసీలను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. వారికి రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించు కుంటున్నారన్నారు. చివరకు కులగణన చేసి బీసీల జనాభా కూడా లెక్కించడానికి ఈ అగ్రకుల ప్రభుత్వాలకు మనస్సు రావడం లేదన్నారు.. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని భయపడు తున్నారన్నారు.అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్‌పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసిందన్నారు.అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారని,కానీ కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జాతీయ సంఘం బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ, పల్లగొర్ల మోదీరాందేవ్,వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయినసురేష్,వంశీ, జంగయ్య, బాలస్వామి,బాలయ్య పాల్గొన్నారు.



ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని నిరసన

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ముందు సమగ్ర శిక్షణాఅభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగాలలో పనిచేస్తున్న వారందర్ని గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు క్రమబద్ధీకరించాలని రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తానని సంవత్సరం గడిచినప్పటికీ ముఖ్యమంత్రి తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ గురించి ఆలోచించడం లేదన్నారు తమ ఉద్యోగాల క్రమబద్ధీకరించి అప్పటివరకు టైం స్కేల్ ఇవ్వాలన్నారు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు తమ సమస్యల గురించి ఉద్యోగాల క్రమబద్ధీకరణ ఎదుర్కొంటున్న సమస్యల గురించి మండల జిల్లా రాష్ట్ర విద్యా అధికారులకు మెమొరండాలు సమర్పిస్తున్నట్లు వారి తెలిపారు ఈ నిరాహార దీక్షలో ఎంఐఎస్ఎల్‌డీఏఈఆర్‌సిఆర్‌పిపిటీఐ, మెసెంజర్లు తదితరుల పాల్గొన్నారు.ఈ సమ్మెకు మండలంలో వివిధ ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులు మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు శ్రీనివాస్,సీఆర్పీలు సైదులు, బ్రహ్మం, రమేశ్, ఎల్‌డీఏ అబ్దుల్ సలీం, ఎంఐఎస్.సమీనా, పీటీలు కామల్ల రాజు, సోమశేఖర్,రవి,లక్ష్మీ, ఉషారాణి, మున్నీబేగం, విజయలక్ష్మిబాలసైదులు, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

పత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలములోని నూర్జహాన్ పేటలో పత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో శనివారం క్షేత్ర పరిశీలన చేసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు అవలంబించడం ద్వారా జాతీయ ప్రతి పరిశోధనా స్థానం నాగపూర్ వారు, ఎంపిక చేసిన సూర్యాపేట జిల్లా రైతుల ఖాతాలోకి నేరుగా విత్తనాల ఖర్చు, మొక్క శాకీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్వాటుక్లోరైడ్ మందు ఖర్చు, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకరానికి రూ. ఐదు వేల వరకు రైతు ఖాతాలోకి నేరుగా వేయడం జరుగుతుందని తెలిపారు.అధిక సాంద్రత పద్ధతిలో చీడపీడల యాజమాన్యం గురించి చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు అయిన లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు, సోలార్ దీపపుఎర, వాటిని వాడుకునే విధానం గురించి రైతులకు వివరించారు. ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటు క్లోరైడ్ దాని యొక్క ఉపయోగాలు తెలిపి, రైతుల సందేహాలకు సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ మాట్లాడుతూ పత్తి తీత అనంతరం పత్తి కట్టెలను కాల్చకుండ కాటన్ ష్రెడ్డర్‌ను ఉపయోగించి పత్తికట్టెలను ముక్కలుగా చేసుకొని అదేనేలలో కలియదున్నితే నేలసారం పెరగడమే కాకుండా గులాబీరంగు పురుగు ఉనికిని కూడా నివారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



చెర్వుఅన్నారం వాసి శంకర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని చెరువు అన్నారం గ్రామానికి చెందిన రెడ్డిమళ్ల శంకర్ ఉస్మానియా యూనివర్సిటీ, జియాలజీ విభాగంలో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్‌ను అందజేశారు. శనివారం ఈ మేరకు యూనివర్సిటీ ఒక ప్రకటనలో తెలిపింది.యూనివర్సిటీ జియాలజీ ప్రొఫెసర్ ఏ. నర్సింగ్ రావు పర్యవేక్షణలో రిసోర్స్ ఎవాల్యుయేషన్ ఇన్ రిలేషన్ టు ఎక్స్‌ప్లోయిటేషన్ ఆఫ్ లైమ్స్టోన్ డెపాసిట్స్ కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లాలో సున్నపురాయి నిక్షేపాల అన్వేషణకు సంబంధించి వనరుల మూల్యాంకనం పై పరిశోధన పూర్తి చేసి శంకర్ సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఉస్మానియా ఎక్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్ డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. చెరువు అన్నారం గ్రామానికి చెందిన మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించిన శంకర్ విదేశాల్లో జియాలజిస్ట్‌గా పని చేసుకుంటూనే కష్టపడి చదివి అత్యున్నత పీహెచ్ డీ డిగ్రీ సాధించాడు. ఈ సందర్భంగా శంకర్‌ను పలువురు అధ్యాపకులు, సైంటిస్ట్లు, పరిశోధన విద్యార్థులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

45 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకుని విడిపోయిన విద్యార్థులు శనివారం నాగార్జునసాగర్ లో కలుసుకొని మధురానుభూతులకు లోనయ్యారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో చదువుకొని1978-1979సంవత్సరములో 10వ తరగతి పూర్తి చేసుకున్నారు. జీవన ప్రయాణంలో తలా ఒక రాష్ట్రంలో తలా ఒక ప్రదేశంలో జీవితంలో స్థిరపడిన మహిళా విద్యార్థులు సాగర్ లోని విజయ విహార్లో కలుసుకొని గంటలు తరబడి చిన్ననాటి రోజులను, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అహ్లాదకరంగా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో భారతి ,పద్మజ ,నాగమణి, సుబ్బలక్ష్మి ,లీల ,విజయలక్ష్మి ,సుశీల ,సునీత ,జానకి మహిత, గీత తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహ మార్పును సహించేది లేదు

- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ**

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ తల్లి విగ్రహ మార్పును సహించేది లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ అన్నారు.శనివారం స్థానికంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తులను చెరిపివేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ పార్టీ పెద్దల మెప్పు కోసం తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చేశాడని మండిపడ్డారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు,జీవనశైలి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.నాలుగేళ్ల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలోకి వస్తుందని అవమానానికి గురైన చోటే మళ్లీ తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ రాజకీయాలు మానుకొని ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని హితవు పలికారు.



బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. శనివారం ఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందచేసి మాట్లాడారు. దేశంలో అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని కాని మెజార్టీగా ఉన్న బీసీలకు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.2025 జనవరిలో జరిగే జగణనలో బీసీ కులగణన చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఈడిగ శ్రీ నివాస్ ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం కలిశారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సమస్యలపై 9వ తేదీనాడు జరిగే శాసనమండలి సభలో తమ తరఫున సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెలియజేయాలని రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు నాయకత్వంలో వినతిపత్రం అందజేశారు.హైదరాబాద్ నిజాంపేట్‌లో ఎరుకల ఆత్మగౌరవ భవనంను పూర్తిచేయాలని, పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల కుటుంబాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీంను యథావిధిగా కొనసాగించాలని కోరారు. చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ సభలో ప్రకటించిన ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారంగా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 500 కోట్ల బడ్జెట్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొనేటి నరసింహ,రాష్ట్ర కోశాధికారి వనం రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు కూతాడి సురేష్, కేతిరి రాజశేఖర్, దేవరాజు యాదగిరి,బాణాపురం శ్రీరాములు,లోకినీ సమ్మయ్య, మానుపాటి రమేష్, ఓని సదానందం, ఎల్బీనగర్ రవి, శివ, సతీష్ , మల్లూరు ప్రసాద్ కుతాటి యాదగిరి పాల్గొన్నారు.



ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో అమరవీరుల స్మారకభవనంలో పిన్నపురెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని వారు ఎంతో ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇండ్లు చేస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగిందని తక్షణమే సర్వే చేయించి ఇండ్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సమ్మ, షేక్ ఖాశీం, మాడూరి నర్సింహాచారి, సిద్దిల వెంకటయ్య, చందాల భిక్షం, నెట్టే వెంకటేశ్వర్లు, బండి గోపి, ఆవుల సైదులు పాల్గొన్నారు.

భువనగిరిలో ఆటోల బంద్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసి పిలుపు మేరకు జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొమ్ము జగదీష్ బాబు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు వెల్శెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గూడా నర్సింగరావు, బస్టాండ్ అధ్యక్షులు యాట మధు, జై భీమ్ స్వర్ణగిరి, అధ్యక్షులు నిజాం, కార్యవర్గ సభ్యులు పోకల దశరథ, ఎండి మోసిన్, కన్నా గోపే శ్రీను, ఎండి.సిద్ధిక్, పాశంరాజు, జాంగిర్, బాసాని నవీన్, పొట్ట నరేష్, తాటికాయల శివశంకర్, నవీన్, శ్యామ్, కొంగలఅశోక్, చామలరఘుపతి, బండారిసుమన్, ప్రవీణ్, ఎండి సాదిక్, డ్రైవర్లు పాల్గొన్నారు.

సీపీఐ వంద వసంతాల బహిరంగసభను జయప్రదం చేయాలి

- పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



దేశంలో నిరంతరం ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసి ఉజ్వల పోరాట చరిత కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల ఉత్సవాల సందర్భంగా ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ.కాలేజి మైదానంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర గల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందన్నారు.తెలంగాణ ప్రాంతంలో ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు, నిజాం పాలన కోరికట్టి తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జిల్లాలో సాగు,తాగునీరు అందించాలని సీపీఐ చేసిన అనేక పోరాటల ఫలితంగానే నేడు పాలకులు ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేస్తున్నారన్నారు.గురుజ రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకరావు, రాష్ట్ర నాయకులు ఉజ్జిన యాదగిరిరావు జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి ఆర్ అంజయ్య చారి, బొలుగురి నరసింహ టి వెంకటేశ్వర్లు,నలపరాజు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో మృతిచెందిన కుటుంబాలకు శనివారం ఆత్మబంధు పేరుతో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మండలంలోని వనం వెంకటేశ్వర్లు, త్రిపురారం మండలం నీలాయిగూడెం,వడిత్య లక్ష్మ నాయక్ ,తిరుమలగిరి సాగర్ మండలం, నాగార్జునపేట,చెరుకుపల్లి సోమయ్య మాడుగులపల్లి మండలం, గారకుంటపాలెం,కోడుమూరి ఆదిరెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి,పాదిల్ల సత్యనారాయణ మృతిచెందగా ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించారు. ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించాలని ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

బకల్‌వాడిలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బకల్‌వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీమలకొండ సురేష్ జ్ఞాపకార్థంగా శనివారం దాతలు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. మిర్యాలగూడకు చెందిన వనమాల దుర్గాప్రసాద్ మిత్రులు వికాస్ నేతృత్వంలో లక్ష్మీ సైదిరెడ్డి, సురేందర్, రమేష్, సాంబయ్య, శ్రీను, మమతలు సుమారు రూ.4లక్షలతో 9 కంప్యూటర్లను, టీవీలను అందచేయగా ప్రముఖ వ్యాపారవేత్త రంగా రంజిత్, మాధవిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ బకల్‌వాడి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని, దాతలు సహకరించి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించడం అబినందనీయమన్నారు. విద్యార్థులు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజా, శ్రీనివాస్‌రెడ్డి, పద్మావతి, రాంబాయి, మక్లా, దాశివ, నెహ్రూ, శ్రీను, సునీత, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, పిడి సైదులు, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్ వాల్యూమ్ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ విశ్రాంత చరిత్ర ఉపన్యాసకులు డాక్టర్ దామరాజు సూర్య కుమార్ పరిష్కరించగా ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఎపిగ్రఫీ మైసూర్ ఆధ్వర్యంలో ప్రచురించిన "సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్ వాల్యూం 45" పుస్తకాన్ని వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏపీ గ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా 49 వార్షికోత్సవ సమావేశంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. మొదటి కాపీని సూర్య కుమార్ ,డాక్టర్ కొండా శ్రీనివాసులు కు అందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ మాట్లాడుతూ "సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్ వాల్యూమ్ మన తెలంగాణ చరిత్రకారుడు శాసన పరిశోధకులు, బిఎన్.శాస్త్రి శిష్యులు డాక్టర్ సూర్య కుమార్ పరిష్కరించటం మనకి గర్వకారణం అన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలుగువారి చరిత్ర రచనకు ఈ వాల్యూమ్ మిక్కిలి ఉపయోగకరమన్నారు. డా. సూర్య కుమార్ ఎపిగ్రాఫీ డైరెక్టర్ మునిరత్నంకు పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను బహూకరించి సన్మానించారు .ఈ కార్యక్రమంలో మన రాష్ట్రం నుండే కాక ఆంధ్ర ప్రదేశ్, కలకత్తా, ఒరిస్సా, మద్రాస్ కర్ణాటక, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు పరిశోధక విద్యార్థులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

గోశాలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ధర్నా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలంలోని బహదూర్‌పేట గ్రామంలో సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీజేపీ,బీఆర్ఎస్,బజరంగ్ దళ్,ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోశాలపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించి గోవులను రక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు గంగుల శ్రీనివాస్, జిల్లా నాయకులు కందులశంకర్, కళ్లెంరాజు, శివకృష్ణ సందీప్, దయ్యాల సంపత్ పత్తి వెంకటేష్, జిట్ట బాల నర్సయ్య, వట్టిపల్లి మొగిలి మల్లయ్య, వస్పరి స్వామి, సందీప్,సంఘీ మైసయ్య, వస్పర్ నర్సయ్య, రాయపురం శ్రీనివాస్, పుప్పాల బీరప్ప,పుష్ప రమేష్, జంగా సురేష్, మల్లేష్, చెక్కశేఖర్, చెక్క భాస్కర్, లక్కాకుల రమేష్, లక్కాకుల శ్రీరామ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన త్రిబుల్ ఆర్ బాధితులు



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండల త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులు,ప్లాట్ల బాధితులు శనివారం బీఆర్ఎస్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును శనివారం భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్ ఆధ్వర్యలో హైదరాబాద్ నివాసంలో కలిసి తమ గోడును వెలిబుచ్చారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని,ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని త్రిబుల్ ఆర్ బాధితులు హరీష్‌రావుకు వివరించారు.సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి,ఎమ్మెల్యేలు ఎవరూ కూడా తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని రైతులు బాధను హరీష్‌రావుతో వెలిబుచ్చారు.భూసేకరణ చట్టం అమలు చేయకుండా,తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు.ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పి ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉత్తర దిక్కు త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని వాయునాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నానని హరీష్‌రావు అన్నారు.భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గపు చర్య అనారు.త్రిబుల్ ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతుందన్నారు.పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు.కానీ,ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో,నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని, త్రిబుల్ ఆర్ బాధితులను బలవంతం పెట్టడం బలవంతం పెట్టడం దుర్మార్గపు చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి,మందోల్లగూడెం మాజీ ఉపసర్పంచ్ బోరెం ప్రకాష్‌రెడ్డి, త్రిబుల్‌ఆర్ బాధితులు సందగల్ల మల్లేష్‌గౌడ్,జాల వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- జేఎన్టీయూ ప్రొఫెసర్ కేపి సుప్రీతి

నవతెలంగాణ-కోదాడటౌన్



విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ కేపి సుప్రీతి అన్నారు.శనివారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 2024 స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు.విలువలతో కూడిన విద్యను పొందాలన్నారు.కళాశాల చైర్మెన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్లుగా పట్టాలు పొందడం గర్వకారణమన్నారు.ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించేందుకే కళాశాలను స్థాపించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, రామరాజు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, స్రవంతి,జనార్దన్, శివాజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ- దేవరకొండ

వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకటయ్య ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయనమాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని, ఇచ్చిన హామినలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక బడ్జెట్ లో ఉపాధి హామీకి, రెండున్నర లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం రూ. 86 వేల కోట్ల కేటాయించడం పట్ల ఉపాధి హామీ లేకుండా చేసే కుట్రలో భాగమన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై 5 నెలలు కావస్తున్న రాష్ట్రంలో రైతులకు రైతు బంధు, రైతు రుణమాఫీ రైతుల ఖాతాలో వేయలేదన్నారు. బిజీలీ లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో. మండల కమిటీ సభ్యులు ఎం. పర్వత రెడ్డి, బుడిగ వెంకటేశం, నల్లా శ్రీనివాసు, ఓ. యాదగిరి, శివలింగం, మైనం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కేతావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరం : మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ -చింతపల్లి

చింతపల్లి మండలం ప్రశాంత పురి తండ గ్రామానికి చెందిన కేతావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బీల్య నాయక్ లు అన్నారు.శనివారం ప్రశాంతపురి తండా లో బిచ్య నాయక్ పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కేతావత్ జగన్ నాయక్,తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం టీఎస్‌పీఆర్‌టీయూతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ బట్టాపురం మోహన్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్ అన్నారు. శనివారం పీఆర్‌టీయూ మిర్యాలగూడ డివిజన్ సమావేశాన్ని పట్టణంలోని అభ్యాస్ పాఠశాలలో సంఘం పట్టణ అధ్యక్షుడు మునగాల రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బాలాజీనాయక్, లక్ష్మణ్‌నాయక్, రవినాయక్, నాయకులు నరసింహానాయక్, గోపి, కాశయ్య, సుదర్శన్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, మామిళ్ల శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ఏర్పాటై ఏడాది గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ సభకు మండలంలోని వివిధ గ్రామాలు, తండాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ ఆదేశానుసారంగా శనివారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నేత మేరావత్ ముని నాయక్ , జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దారావత్ హరి నాయక్ ,నాగార్జున సాగర్ యూత్ జనరల్ సెక్రటరీ ఆంగోత్ నరేష్ నాయక్ ,రంగుండ్ల గ్రామ అధ్యక్షుడు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంగోత్ పాండు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంగోత్ బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు,సీపీఐ నాయకులు చిల్లంచర్ల హరికిషన్ నెల మాసికం సందర్భంగా కుటుంబ సభ్యులు శనివారం మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ సతీమణి చిల్లంచర్ల మణి, కుమారుడు సాయిరఘు,కుటుంబసభ్యులు చిల్లంచర్ల ఠాగూర్‌బాబు, చిల్లంచర్ల ప్రభాకర్, చిల్లంచర్ల గిరి, హరికిషన్ సోదరిమణులు, అనాథాశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ పాల్గొన్నారు.

పెంబర్తి వద్ద కాల్వను సందర్శించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు తీసుకువచ్చేందుకు, జనగామ జిల్లా పెంబర్తి వద్ద కాల్వలను, చెరువులను, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శారజీపేట, టంగుటూరు, మందనపల్లి, తూర్పుగుడెం, గ్రామాలకు చెరువులు నింపేందుకు జలయజ్ఞంలో భాగంగా కాల్వను సందర్శించి నీటిని నింపేందుకు కృషి చేస్తున్నారు.ఈ మేరకు సంబంధించిన అధికారులతో క్షేత్రస్థాయిలో మ్యాప్ ని పరిశీలించారు.మరో 10రోజుల లోపు పలు గ్రామాల చెరువులు నిండి అలుగుపారుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యువజన కాంగ్రెస్ అంతర్గత ఎన్నికలలో గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మండల వర్కింగ్ అధ్యక్షులు పాశం శివానంద్‌ల ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్‌ను ఘనంగా సన్మానించారు. ప్రవీణ్‌తో పాటుగా అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి ,మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, జిల్లా అసెంబ్లీ మండల కార్యవర్గ సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీచైర్మెన్ కనకుంట్ల రేఖ బాబురావు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర వెంకటేష్ యాదవ్, ఎల్లాముల జంగయ్యయాదవ్, చిన్నం శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ విటల్ వెంకటేశం చిన్నబత్తిని లుదయ్య, పిట్టల వెంకటేశం, యువజన కాంగ్రెస్ నాయకులు ఏడు మేకల మహేష్ యాదవ్, లకావత్ సురేష్, ఉడుతా కార్తీక్, పుట్ట శివయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ జిల్లాలో బ్రాహ్మణ వెల్లంల, మెడికల్ కళాశాల, యాదాద్రిథర్మల్ పవర్‌ప్లాంట్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను, కార్యకర్తలను శుక్రవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. నల్లగొండ, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులను హౌస్ అరెస్టు చేశారు. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి తో సహా పలువురు పట్టణ పార్టీ నాయకుల అరెస్టు చేసి నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలింపు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్టేషన్‌ఆవరణలో నిరసన తెలిపారు. కనగల్, నల్గొండరూరల్,తిప్పర్తి, మాడుగులపల్లి, మిర్యాలగూడ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల అరెస్ట్ ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు.

కోమటిరెడ్డి బ్రదర్స్ ను కలిసిన దైద రవీందర్

నవ తెలంగాణ -నకిరేకల్

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శనివారం నార్కట్పల్లిలోని వివేరా హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

పాఠశాలలో ఆటలు ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని మర్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానంలో శనివారం ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి నిర్మల జ్యోతి జండా ఊపి ఆటలను ప్రారంభించారు. ఎంపికైన జట్టు 10,11,12 వ తేదీల్లో నిర్వహించే మండల స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

రాష్ట్ర కబడ్డీ క్రీడలకు బయల్దేరిన జిల్లా జట్టు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలో ఈ నెల ఒకటో తేదీన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన సెలక్షన్లో ఎంపికైన మహిళల జట్టు, శనివారం నుంచి, (7 నుండి10) హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరుగు రాష్ట్ర కబడ్డీ క్రీడా పోటీలలో పాల్గొంటారు. క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల , పిడి పూల నాగయ్య ,ఉపాధ్యాయ రాష్ట్ర నాయకులు మంద సోమరాజు, కబడి అసోసియేషన్ కోశాధికారి గంధమాల కుమార్, సహాయ కార్యదర్శి చిన్నం విజయ్, పూల చంద్రకుమార్, అనిల్ శ్రావణ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని జట్టుకు వీడ్కోలు తెలిపారు.

ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి రమేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వ్యక్తిగత కార్యదర్శి మూల రమేష్ జన్మదిన వేడుకలను,మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ సభ్యులు కేక్ కట్ చేసి నిర్వహించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ.ఎజాజ్, వార్డు కౌన్సిలర్ సునీత, వెంకటేశ్వరరాజు, అశోక్, నరసింహులు, విజయేందర్‌రెడ్డి, సోమిరెడ్డి, సోమయ్య, కుమార్, శ్రీను, మహేష్‌గౌడ్, మధు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - దేవరకొండ

తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ సమీపంలో తెలంగాణ సమగ్ర ఉద్యోగుల నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే మద్దతు తెలిపి మాట్లాడారు. సమగ్ర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, 12నెలల జీతాలు,పనికి తగిన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్ నాయక్,జనిబాబా, ఇలియస్ పటేల్,వాడత్య బాలు, తరి గోవర్ధన్,నజీర్, పొట్ట మధు, జామిర్ బాబా,తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మద్దిమడుగు క్రాంతి , డివిజన్ అధ్యక్షుడు దారం శ్రీను, ప్రధాన కార్యదర్శి విజయ , శ్రీరాములు, రవి, శ్రీనివాస చారి, జమీర్, పాండు నాయక్, రాధ, యాదమ్మ లెండాలె శ్రీనివాస్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్ : వివిధ పాఠశాల యాజమాన్యాల లో పనిచేసే సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, మండల అధ్యక్షులు పుట్ట రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు సమగ్ర శిక్షణ ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు హామీలను అమలు చేయలేదన్నారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని,పే స్కేల్ కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజ్ కల్పించాలని, ప్రతి ఉద్యోగికి పది లక్షల బీమా సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీటీఐ ఐతగోని సైదులు గౌడ్.నగేష్, రామలింగం,లక్ష్మణ్, విజయ, సుధ, యాదమ్మ, శిరీష, ఆదిలక్ష్మి, విలాసీత, స్వప్న, అశ్విని, మాదవి, సంతోషి పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్: కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల సిబ్బందికి, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని అందులో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలోమండల విద్య వనరుల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేసి , మండల విద్యాధికారి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికీ పోస్టుకు తగ్గ కనీస వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

చండూరు : విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల ను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఎం ఆర్ సి భవనం ముందు రెండవ రోజు నిరసన కొనసాగించారు. దీక్షకు చండూరు పి ఆర్ టి యు ఎస్ మండల అధ్యక్షులు ఏడ్ల బిక్షం , ప్రధాన కార్యదర్శి మాదగోని వెంకటేశ్వర్లు ,అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి ,రాష్ట్ర బాధ్యులు పి.యాదయ్య , జిల్లా బాధ్యులు నర్సింహా రావు, టీపీయుస్ సంఘమండల అధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్ , ప్రధానకార్యదర్శి పి.బాలస్వామి, బావండ్ల వీరేశం హాజరై మద్దతుగా సంఘీభావం తెలిపారు.



హిందూ మహిళా శక్తి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

నవతెలంగాణ-రాజాపేట

బంగ్లాదేశ్ లోని హిందువుల మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాజాపేట మండలంలో హిందూ మహిళా శక్తి ఆధ్వర్యంలో బుల్లెట్ మాధురి చంద్ర నాయకత్వంలో వివేకానంద విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక మహాత్మాగాంధీ చౌరస్తా దగ్గర ముగింపు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందూ మహిళా శక్తి నిర్వహకులు బూరుగు రాణి, కట్కూరి పావని, విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి సాహసంయోజక కటకం భాగ్యలక్ష్మి, బూరుగు మౌనిక, హరే రామ హరే కృష్ణ భక్తమండలి ప్రధాన కార్యదర్శి, భోగ నిర్మల, ఉపాధ్యక్షురాలు భోగ వసంత, కర్రే రమ్య , లావణ్య, రమాదేవి, లక్కాకుల మాధవి, ప్రవలిక, శెట్టి, వట్టిపల్లి పావని దేవి దాసిశృతి ప్రియాదాస్, ఉట్కూరి అశోక్‌గౌడ్, దాచేపల్లి రాజు, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, బింగి శ్రీనివాస్, బిళ్ళ లాలయ్య, బూరుగు శేఖర్‌రెడ్డి, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, మెండు భగవాన్‌రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, మర్క శివ, పారుపల్లి సంజీవ్,ఐరేని శ్రీధర్ పాల్గొన్నారు..



గ్రామాల్లో క్రీడోత్సవాలు

నవతెలంగాణ-మోటకొండూరు

పల్లెల్లో పూర్వ వైభవాన్ని తలపించేలా సీఎం కప్ ఆటల పోటీలను జోరుగా నిర్వహిస్తున్నారు.శనివారం మండలంలోని గ్రామీణ స్థాయి ఆటల పోటీలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్నతజెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో జరుగగా ఈ ఆటల పోటీలను ప్రధానోపాధ్యాయులు ఎండీ గఫార్ పీఈటీ నాగరాజుతో ప్రారంభించారు. అదేవిధంగా చాడ గ్రామంలో ఉన్నత పాఠశాలలో క్రీడలు నిర్వహించారు.కబడ్డీ, వాలీబాల్, టీమ్స్ ను మండల స్థాయికి ఎంపిక చేశారని తెలిపారు.ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.బాలగంగాధర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఆధ్వర్యంలో ఆలేరు అభివృద్ధి

నవతెలంగాణ-రాజాపేట

గతంలో ఎన్నడు లేని విధంగా కేవలం సంవత్సర కాలంలోనే ఆలేరు నియోజకవర్గం, రాజాపేట మండలం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ మండల నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇతర పార్టీలు సైతం బీర్ల ఐలయ్య అభివృద్ధి ప్రజలతో మమేకమై నిత్యం గ్రామాలలో తిరుగుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ అభినందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు అభివృద్ధి చేస్తున్న బీర్ల ఐలయ్యకు ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో బిల్ల శ్రీనివాసులు, నర్సిట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన పాములపర్తి నారాయణ అనారోగ్యంతో మరణించగా శనివారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నే శ్రీధర్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు.భౌతిక దేహానికి నివాళులర్పించారు.అంత్యక్రియలకు రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, బ్రహ్మాచారి, పాములపర్తి నరేష్‌చారి, పాల్గొన్నారు.

ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన రాచకొండ సీపీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా బందోబస్తులో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు చౌటుప్పల్ అసిస్టెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జోన్ డీసీపీ ఎం.రాజేష్ చంద్ర ట్రాఫిక్ డిసిపి మనోజ్ ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి చౌటుప్పల్ టౌన్,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు మన్మధ కుమార్,రాములు సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జోన్ డిసిపి ఎం.రాజేష్ చంద్ర ట్రాఫిక్ డిసిపి మనోజ్ ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్‌రెడ్డి చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ళ మధుసూదన్‌రెడ్డి,చౌటుప్పల్ టౌన్,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు మన్మధకుమార్,రాములు సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



బొల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన డీడబ్ల్యూడీఓ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో అంగన్ వాడి కేంద్రాలను ప్రాథమికోన్నత పాఠశాలను డిడబ్ల్యూడి నరసింహారావు అనంతరం సెక్టార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని సరుకులు నాణ్యత గురించి, అడిగి తెలుసుకోవడం జరిగిందని, అంగనవాడి కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న పోషకాహార మెనును పరిశీలించారు. అనంతరం అంగనవాడి చిన్నారులతో కలిసి భోజనం చేశారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల మెనుపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8 వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందం చే కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, సన్నాహక ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయన్నారు.తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పైన సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్ని జిల్లాల్లో పర్యటించడం జరిగిందని . ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రేపు సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు,పెద్దలు, మీడియా ప్రతినిధులు, అందరు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శాంతిభద్రతల కోసమే పోలీస్ ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు రిజర్వ్ పోలీసులు శనివారం మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ నిగిడాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆయన తెలిపారు. పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు కనిపించిన, అనుమానస్పదంగా ఉన్న తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరాల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పాత బస్టాండ్ గాంధీ విగ్రహం నుండి పోలీస్‌స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించమన్నారు.ఫ్లాగ్ మార్చు ద్వారా ప్రజలకు మనో ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పి.మల్లయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బేకరీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన ఫేమస్ బేకరీని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బేకరీలో నాణ్యమైన వస్తువులను స్వీట్లను అమ్మి వినియోగదారుల ఆదరణను సంపాదించుకోవాలన్నారు.వ్యాపార అభివృద్ధి చేసుకోవాలన్నారు ఆమె పరిశీలించారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లి రవి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి,మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ -దేవరకొండ

ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆటో యూనియన్ అధ్యక్షులు జనిబాబా కోరారు.శనివారం దేవరకొండలో ఆటోల బందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు నెలకు 15వేలు జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆటో వాలాలకు భరోసా పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాజు,జానీ, తుటుపల్లి నగేష్, గౌస్ బాబా,గోపి, రాము తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ ధర్మశాస్త్ర శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు, వ్యవస్థాపక చైర్మెన్ అయిత రాములు ,అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా, ఆర్ నరేంద్రశర్మ పంతులు ఆధ్వర్యంలో,అభిషేకాలు వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా,నిర్వహించారు. ఈ కార్యక్రమములో,కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్‌సెక్రెటరీ చీకటిమల్ల రాములు గురుస్వామి, ప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాధవ్ మాజీ అధ్యక్షులు మంచాల ప్రభాకర్ మరియు, ఇట్టి కార్యక్రమంలో సభ్యులు పూల శ్రీనివాస్ పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, కరుణాసాగర్, ఐరుకుల్ల శ్రీనివాస్, రాచమల్లవినోద్, శెట్టి శ్రీకాంత్, పాల్గొన్నారు.